జూపిటర్ వారి



వాల్మీకి

డైరక్షన్

సి.ఎస్.రావు

వాల్మీకి [తెలుగు]

కథా సంగ్రహం

దైవస్తుతి సంకీర్తనలలో అతి పవిత్రమైనది "రామ తారక మంత్రం" అట్టి మహా పునీతమైన శ్రుతిని ప్రపంచానికి ఒక వేటకాడు సమర్పించడం పార్వతీదేవికి ఆశ్చర్యం గొల్పుతుంది. కాని అది నగ్న సత్యం.

ఈ వేటకాడు ఎవరో కాదు. దారి దోపుడుతనం వృత్తిగా చేసుకున్న మన కథా నాయకుడు రాక్షన్. ఈ యన జీవితగాథయే ఈ చిత్రానికి కథావస్తువు.

ఒకనాడు రాక్షన్ తన వృత్తిలో నిమగ్నుడై వుండగా రాకుమారి కళ్యాణి ఎదురవుతుంది. ప్రథమ వీక్షణంలోనే ఆమె అతన్ని ప్రేమిస్తుంది. దోపిడి పూర్తి అయిన తరువాత, రాక్షన్ ఆమెను రాజ సౌధం వద్ద దించి రావలసివస్తుంది.

ఈ నూతన వ్యక్తి ఎవరని రాజు అడుగుతాడు. తనను బందిపోటు దొంగల బారినుండి కాపాడిన వీరరాజపుత్రుడని కల్యాణి తండ్రికి చెపుతుంది. రాజు సంతోషించి, కృతజ్ఞతా పూర్వకంగా రాక్షన్‌ను ఉచిత రీతిని సత్కరించాలని ఉద్దేశిస్తాడు. కాని అచట నున్న రాజ పరివారంలో కొందరు అతడు పేరు పడ్డ, దారి దోపుకు దొంగ అనీ. దేశ బహిష్కృతుడనీ గుర్తించి, ఆ విషయం రాజు దర్బారులో బయటపెడతారు. రాక్షన్‌కు ఉరిశిక్ష విధింపబడుతుంది. కల్యాణి అదుకొని, అతడు తప్పించుక పోయేందుకు సహాయపడుతుంది. అతడు పారిపోతుండగా, రాజ సైనికులు వెంటబడి, బాణాలు వదలుతారు. ఒక బాణం తగిలి రాక్షన్ నదిలో పడిపోతాడు.

మరొక బందిపోటు ముఠా నాయకుని కూతురైన తార ఆ నదిలో జల విహారం చేస్తూ, ఆనంద వీచికలలో నూగులాడుతుండగా, నదిలో స్మృతిలేక కొట్టుక పోతున్న రాక్షన్ కనిపిస్తాడు. ఆమె అతన్ని కాపాడుతుంది. దొంగల గూడెంవద్ద అతనికి నాటు వైద్యుడు బేతాళుడు చికిత్స చేస్తాడు. తార నిరంతర పరిచర్యలవల్ల అతడు తేరుకుంటాడు. ఇద్దరూ పరస్పరం ప్రేమించుకుంటారు. వీరి ప్రేమ కలాపం, విలన్, దుందుభికి కన్నెర్రగా ఉంటుంది.

రాకేష్ చనిపోయాడని కల్యాణికి ఒక పీలివార్త చేరుతుంది. అతని అన్వేష ణకై అమె బయలుదేరి వెళుతుంది.

రాకేష్‌ను ఏదో విధంగా మట్టు పెట్టాలని దుందుభి నిశ్చయించుకొని బేతాళుని సహాయాన్ని అర్థిస్తాడు. ఆ ప్రయత్నం విఫలమవుతుంది. తన మీద అతడు చూపుతున్న అక్రమ అనురాగ వైఖరికి దుందుభిని తార నానా చీవాట్లుపెట్టి అవమాన పరుస్తుంది.

రాకేష్‌ను రాకుమారి కల్యాణి కనుక్కొంటుంది. తన ప్రేమను వెలిబుచ్చి తనతో రాజ సౌధానికి రమ్మనమని రాకేష్‌ను బ్రతిమిలాడుకుంది. వీరిద్దరిని ఏకాంతంగా చూచి తార అపార్థం చేసుకుంటుంది. కానీ, రాకేష్ వెంటనే అపో హను తొలగిస్తాడు. ఇక యిట్టి తప్పు చేయవద్దనీ, ఇంటికి వెళ్ళమనీ, ఉభయులూ కల్యాణికి బోధిస్తారు. కల్యాణి ససేమిరా అంటుంది. వాళ్లు ఒక ఉపాయం పన్ను తారు. దాని మూలంగా తారను కల్యాణి ఒక మాయ బాకుతో పొడుస్తుంది. తార చనిపోయినట్లుగా నటిస్తుంది, కల్యాణి తానుచేసిన నేరానికి వికల మనస్కురాలై ఇంటికి పరుగెత్తుతుంది.

బేతాళుణ్ణి పాతాల ప్రేమిస్తుంది. వారి వివాహానికి దుందుభి దోహదం చేస్తాడు. దానికి ప్రతిఫలంగా, దుందుభిని తార పెండ్లి చేసుకునేట్లు కృషి చేస్తానని పాతాళ అభయమిస్తుంది. పాతాళ బేతాళులకు వివాహం జరుగుతుంది, ఆ రాత్రి పడక గదిలో వారికి ఒక విష కుసుమం కనిపిస్తుంది.

రాకేష్ తమకు విరోధులైన మరొక బందిపోటు ముఠాకు చెందిన వాడని దుందుభి అందరికీ చాటి, రాకేష్ తారల మధ్య సాగుతున్న ప్రేమకలాపం, వివాహంగా పరిణమించకుండా ఉండేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తాడు. కాని తార అతనినే వివాహమాడటానికి కృత నిశ్చయురాలై చివరకు విజయం సాధి స్తుంది ప్రధానం నిశ్చయింపబడుతుంది.

కల్యాణికి ఉన్మాదం ఎత్తిందనీ, దానికి రాకేష్ ఒక్కడే చికిత్సచేసి కుదర్చగలడనీ చెప్పి, రాజు మారువేషంతో వచ్చి, రాకేష్‌ను రాజ ప్రసాదానికి తీసుక వెళ్లతాడు.

రాకేష్ లేని సమయం చూచుకొని దుందుభి విషపుష్పాన్ని తారమీద ప్రయోగిస్తాడు. తారకు స్మృతి తప్పుతుంది. ఆమె చనిపోయిందనీ, తానే తీసుక వెళ్ళి భూస్థాపన చేస్తాననీ, దుందుభి ముందుకు వస్తాడు. అప్పుడే రాకేష్ ప్రత్యక్షం కావడంతో, అతని ఆశలన్నీ తల క్రిందులవుతాయి. తార నిజంగా చనిపోయి ఉంటుందని రాకేష్ అనుకొని, ఆమెను కాళీ విగ్రహం వద్దకు మోసుకపోతాడు. తారను బ్రతికించకపోతే, తాను ఆత్మ హత్య చేసుకుంటానని కాళీదేవి యెదుట

రాక్షన్ ప్రతిజ్ఞ చేస్తాడు. తారకు స్మృతి వస్తుంది. దుందుభి దౌష్ట్యం బట్టబయలు అవుతుంది. దుందుభి, రాక్షన్ యిద్దరు పోరాడుకుంటారు. దుందుభి చనిపోతాడు.

తారా రాక్షన్‌ల వివాహవేళకు, జబ్బుతో ఉన్న కల్యాణిని తీసుకొని రాజు చేరతాడు. తన ప్రియుడు మరొక స్త్రీని వివాహమాడడం చూచి, భగ్నమనస్కురాలై, కల్యాణి శాశ్వతంగా కన్నులు మూస్తుంది.

పెండ్లికానుకగా తార "నాగరత్నమాల" తెమ్మనమని రాక్షన్‌ను కోరుతుంది. ఇది పాము పడగలమీద ఉంటుందనే భావంతో రాక్షన్ పాములనన్నిటినీ సంహరించడం మొదలుపెడతాడు. ధనవంతులను దోచుకుంటాడు. సర్పరాజైన ఆదిశేషుడు రాక్షన్ దురాగతాలను గురించి భగవంతునికి విన్నవించుకుంటాడు.

మహాలక్ష్మి ఆలయంలో విగ్రహం మెడలోఉన్న "మాల"ను రాక్షన్ సత్కరిస్తాడు. అందుకు లక్ష్మీదేవి చకితురాలవుతుంది. మాల అదృశ్యమై ఆకాశంలో నక్షత్రాలుగా వెలుగుగాక అని ఆమె శాపమిస్తుంది. రాక్షస్ దొంగకాదనీ, సనకసనందనాదులచే శాపగ్రస్తుడైఉన్న "దేవపుత్రు"డనీ లక్ష్మితో శ్రీ మహావిష్ణువు చెపుతాడు. లక్ష్మి రాక్షన్‌ను కనికరించి, ప్రతిక్రియకు నారదుణ్ణి ఆదేశిస్తుంది.

నారదుడు లక్ష్మీదేవి వద్దనుంచి మాలను తీసుకవెళ్ళి రాక్షన్‌ను కలుసుకుంటాడు. మాలను తనకు ఇచ్చివేయమని నారదుణ్ణి రాక్షన్ అడుగుతాడు. "నీవు ఎవరికోసం ఈ దొంగతనాలుచేసి, పాపం ఆర్జిస్తున్నావో, వాళ్ళు నీపాపంలో కూడ భాగం పంచుకుంటారా?" అని నారదుడు ప్రశ్నిస్తాడు. రాక్షన్ తన ముఠా వాళ్ళను అడుగుతాడు. పాపాలతో మాకేం సంబంధం లేదని వాళ్ళు ఘంటాపథంగా చెపుతారు. తలి దండ్రులను అడుగుతాడు. వాళ్ళుకూడ అదే సమాధానం ఇస్తారు. చివరకు తన భార్య అయినా తన పాపంలో భాగం పంచుకుంటుందేమోనని ఆశించి వెళ్ళి అడుగుతాడు. "కట్టుకున్న భార్యను పోషించడం నీవిధి. నీవు ఏవిధంగా సంపాదిస్తే నాకేంకావాలి? నీ సంపాదన అనుభవించడానికేకాని, దానిని సంపాదించడానికి నీవుచేసే పాపంతో నాకేమి సంబంధం లేద"ని ఆమెకూడ కుండ పగలేసినట్లు చెప్పింది.

దాంతో రాక్షన్‌కు జీవితంమీద విరక్తి పుట్టుతుంది. జ్ఞానోదయం అవుతుంది. అతని గత జన్మవృత్తాంతమంతా నారదుడు బయటపెట్టుతాడు. రాక్షన్ తన పాపకృత్యాలకు పశ్చాత్తాపపడి, తపస్సు చేయడం ప్రారంభిస్తాడు. తార వెంటనే తప్పును తెలుసుకొని, భర్తవద్దకు పరుగెత్తుతుంది. యోగ నిద్రలో నిశ్చలంగాను, ప్రశాంతంగాను తపస్సు చేసుకుంటున్న భర్తను చూస్తుంది. తానుకూడ భర్త జచేరి తపస్సులో నిమగ్నురాలవుతుంది.

రోజులు, నెలలు, సంవత్సరాలు, గడిచిపోతాయి. రాక్షస్ చుట్టూ మట్టిపుట్ట పెరిగిపోతుంది. తార కొంత కాలానికి చనిపోయి, ఒక వృక్షంగామారి పుట్టకు నీడను కల్పిస్తూ దానిని కాపాడుతూ ఉంటుంది.

రావణాసురుని దుష్కృత్యాలకు మేరలేకుండా పోయింది. ముజ్జగాలు తల్లడిల్లిపోయి, అతని హింసలకు సహింపలేకుండా ఉన్నాయి. దేవతలు ఋషులు శ్రీ మహావిష్ణువును సమీపించి మొరపెట్టుకున్నారు. విష్ణువు 'రామావతారం' ధరించడానికి నిశ్చయించుకున్నాడు.

నారదుడికి ఈ రహస్యం తెలిసింది. ఈ రహస్యాన్ని ఎక్కడా బయట పెట్టకూడదనీ, బయటపెడితే, అవతార నామానికి చిక్కు కలుగుతుందనీ నారదుడికి చెప్పారు. అయినా ఆడదాని నోట మాట ఎంతో, నారదుడి నోట మాటకూడ అంతే. మరుక్షణంలోనే బట్టబయలు కావలసిందే! నారదుడు వెళ్ళి, రాక్షస్ తపస్సు చేస్తున్న పుట్ట దగ్గర "మ - రా - మ - రా" (అనగా వృక్షం) అని ఊదాడు.

"మ - రా - మ - రా" చివరకు రా - మా - రామా" అవుతుంది. పార్వతీ పరమేశ్వరులు ప్రత్యక్షమై పుట్టను కరిగించి, శల్యావశిష్టుడై ఉన్న రాక్షస్‌కు ప్రాణం పోశారు. రాక్షస్ లేచి కూర్చుంటాడు. అప్పటినుంచి ఈశ్వరుడు అతనికి 'వాల్మీకి' (అనగా పుట్టలో పుట్టినవాడు) అని నామకరణం చేశాడు.

వాల్మీకి ఒక ఆశ్రమాన్ని నిర్మించుకుంటాడు. అచ్చట బాధలు అనే మాట ఉండదు. ఇద్దరు రాక్షసులు క్రౌంచ మిధునంగామారి ఆ ఆశ్రమాన్ని నివాసంగా చేసుకుంటారు. పక్షి ద్వయాన్ని సంహరించే నిమిత్తం, విష్ణువు బోయ వేషంలో వచ్చి బాణాన్ని వదులుతాడు. బోయవాడు పక్షులను చంపినందుకు వాల్మీకి కృద్ధుడవుతాడు.

"మానిషాద! ప్రతిష్ఠాత్వ । మగమ శ్శాశ్వతీ స్సమాః
యత్ క్రౌంచ మిధునాదేక , మవధీః కామ మోహితం"

అనే మాటలతో, శాపం, ఒక శ్లోక రూపంగా అతని నోటనుంచి, అప్రయత్నంగా వెలువడుతుంది. వాల్మీకికి ప్రతిశాపం యిచ్చే నిమిత్తం లక్ష్మి ఉద్యుక్తురాలవుతుంది.

శివుడు వచ్చి, ప్రతిశాపం యివ్వకుండా లక్ష్మిని నివారించి, ఇది 'రామావతారా'నికి నాంది అని తెలియ జేస్తాడు.

రామాయణం వ్రాయవలసిందిగా వాల్మీకిని ప్రోత్సహించమని శివుడు నారదుడికి ఆదేశిస్తాడు. సరస్వతీ కృపాలబ్ధ వరప్రసాద మహిమతో వాల్మీకి మహర్షి లోకపావనమైన సంపూర్ణ రామాయణమును రచించి, తాను కృతార్థుడు కావడమే కాకుండ, మూడు లోకాలను తరింప జేశాడు.

శ్రీరామచంద్ర పరబ్రహ్మార్పణమస్తు.

* పాటలు *

రచన: సముద్రాల   పాట నెం. 1   నేపథ్యం: సుశీల బృందం

జలల జలల జలధరా - హోయ్
జలల జలల జలధారా   ...ఓ ఓ ఓ...
అంద చందాలలోన పరువు పంతాలలోన
నేనే నా సాటి జాణ   ॥జలల॥
నన్ను కవ్వించి పాట పాడే నా కోయిలా
మూగై పోవులే
లయలు జూపించి నడువ జాలేన అంచలూ - దరికే రావులే
సరసగానాల లలిత నాట్యాల బిరుదు బింకాలు నావే   ॥జలల॥
ఎందు భ్రమానైనా నేను కన్నార చూచినా - విరబూసేనులే
కొండరమైన కోరి నా చేయి సోకినా - సెలయేరౌనులే
కొదమ సింగాలు వదలి బీరాలు – మొదలు నా నీడలోన   ॥జలల॥
జలల జలల జలధారా.........

రచన : సముద్రాల   పాట నెం. 2   నేపథ్యం: జానకి, లీల

ముదమూగనే దెపుడో - మదిలోని ఆశదీరి
నీ నగుమోము చూచిననాడే - నా మనసంతా నీదై పోయే
నీ తలపే మహానందమాయె - వలపుల ఊయెల దేవీ   ॥ముదము॥
ఈ వగకాడు ఎవ్వరివాడో - దైవ మొసంగె నాకీనాడు
కదలడు మెదలడు నను చూడలేదే-నా శ్రమ కొనియాడలేదే॥ముదము॥
నా మది నీకు కోవెలజేసి - ప్రేమసుమాల పూజించేరా
చేకొనరా నను చేర రారా - పరవశ మందీయరా   ॥ముదము॥
నా వెలిప్రాణము ఇతడేనమ్మా - నే విడనాడి మనలేనమ్మా
ఇరువురి ప్రాణాలు కాపాడరావే - శరణము మాపాలిదేవీ   ॥ముదము॥

రచన: సముద్రాల   పాట నెం. 3   నేపథ్యం: ఘంటసాల

ఓ ఓ ఓ ఓ   భామా – ఓ ఓ ఓ ఓ...   సుసీల
అనురాగ మిలా కొనసాగవలె లలనా
ఇది మగవారి వలపు వేడుకోలె......
అనురాగ మిలా కొనసాగవలె జాణా
ఇది జవరాలి వలపు ఆనవాలె   ॥అనురాగ

ఏటి అలవై వయసు కలలు - మెఱిసె వెలుగుల కోవలా
తరుణి వలచి సరస జేర - తరలు బ్రతుకే నావలా ॥అమరాగ॥
ఆగని వేగపు జలధారా - సాగే వలపుల మధుధారా
తేలుదమా...సోలుదమా - పరవశించేము భామా ॥అమరాగ॥

రచన: సముద్రాల పాట నెం. 4 నేపథ్యం: రాఘవులు,
సత్యం, కోమల

భే తా : పోతానంటాడే యముడు.. నా ఉసురుగొని
ఆడుగవే మాంగల్య భిక్ష......
యమ : యవ్! క్రింకరుల పంపమాని నీక్రేవనిలుచు
కఠిన ఇర్కన పాషాణ ఖండసదృశ
స్వపరపక్ష సంగ్రసన దంష్ట్రికరాళ
ప్రేతమూర్తిని చుల్కన చేతువౌరా!
భే తా : ఏమిటంటా?
యమ : పోరా శంతా!
పాతాళం: పూనకయ్యా అలుక అన్నయ్యా - పూనకయ్యా అలుక అన్నయ్యా
యీ చెల్లాయిపైన నువు దయ జూపవయ్యా
నా మెడలోని తాళిని కొనిపోవకయ్యా, పూనకయ్య అలుక అన్నయ్య
యమ : పో బాల పొమ్మికన్ — పోపో, పో బాల పొమ్మికన్
ఈ దండధరుని ఘనశాసనము భీషణము — నీదు మది దురాశ వీడి
పో బాల పొమ్మికన్ — పోపో, పో బాల పొమ్మికన్
ఎవరే రీతిని ఎంత ఏడ్చినను వీడీవేళను చావతప్పదు ॥పో బాల॥
ఇద్దరు : పదములంటి వేడుతాము - నీదు మేలు మరచిపోము
కడుపు పండి కొడుకు పుడితే - నీ పేరే పెడతాము
యమ : అమ్మబాబోయ్......అయితే...మెచ్చాలే పాతాళం
నే ఇచ్చాలే భేతాళం - మీ తంటాలు మాని
జంటాకూడు వరం యిచ్చాడీ నేపాళం
వరం యిచ్చాడీ నేపాళం......

రచన : సముద్రాల పాట నెం. 5 నేపథ్యం: రాఘవులు,
కోమల

తాళలేనే, నే తాళలేనే - రావే పదవే
తెలుసు నాకు నీదు మనసు చేరకోయీ
ఖండరాయి పూలుపూసె - దండ లివిగో కనవే

వలపులేని పూలమాల వలదు పోవోయీ
తురుమ నీవు సిగలో పూలపసందు కనవే బాలా ॥తాళలేనే॥
మాసిపోయే మంత్రాలన్నీ మానవే నీ పంతం
బ్రహ్మచారి సంసారాయే చేసుకోవే సొంతం
చిలిపి మనసు చెలిపై నిలిపి కొలువు సేతువా
అన్నమాట దాటిపోనే బిరాన వరాల నీవే ॥తాళలేనే॥
నే నమ్మను-పొమ్మంటావా - పోతున్నా
బావా, నన్ను విడిచి కదలకురా - నే మొక్కుతారా
నా చక్కనయ్యా, ఓయ్! నిన్ను వదలి మనలేరా -
నిన్ను విడచి మనలేనే - చిన్నారి గువ్వా
పొన్నారి మువ్వా - గన్నేరు పువ్వా
జంట గలసి తిరిగేమే - జంట గలసి తిరిగేమే........

రచన : సముద్రాల పాట నెం. 6 నేపథ్యం : ఘంటసాల

రాతి గుండెయొ నీది మారాడవేల - మూగనోములు నాకడ సాగవింక
చెలికి ప్రాణ మ్మొసంగుము చేతనైన - చేతకాదేని నా మేను చేతు బలిని
తీర్చుకో - తీర్చుకో రక్తదాహమ్ము దేవీ కాళీ!

రచన : సముద్రాల పాట నెం. 7 నేపథ్యం: జానకి

కాంతుడే ప్రాణముగ నెంచు కన్నెవలపు
నాళ మొనరించి పతి గొనినావు నీవు
నా ఉసురుగొట్టి ప్రేమ భగ్నమగుగాక
చివికి విరహాగ్నిలో నశించెదవుగాక...

రచన : సముద్రాల పాట నెం. 8 నేపథ్యం: రఘురామయ్య

హరే నారాయణా పావనా - సృష్టిస్థితిలయ మూలకారణా
పావులచేసి చరాచరజీవుల ఆడింతువు చదరంగపాళినీ...
ఆ లీలల పరమార్థమదేమో - అఘటన ఘటన విధాన సనాతనా ॥హరే॥

రచన: సముద్రాల పాట నెం. 9 నేపథ్యం: రఘురామయ్య

హరే నారాయణా పావనా - సృష్టిస్థితి లయ మూలకారణా
నశ్వరమైన యిహసుఖమునపై - శాశ్వతమైన పరమును మరచీ
నరకములో బడి వగచే నరులా - తరణోపాయము నీవే జనార్థనా ॥హరే॥

రచన: సముద్రాల పాట నెం. 10 నేపథ్యం: రఘురామయ్య

తలంచినంతనే సకల పాతకము లణిచి
పాపులకునైన వైకుంఠపదవి నొసగు
మంత్రవరము నారాయణ మంత్రమిదిగో
మనసును లయించి స్మరియించుమా కుమారా!
ఓం నమో నారాయణాయః...ఓం నమో నారాయణాయః

రచన: సముద్రాల పాట నెం. 11 నేపథ్యం: ఘంటసాల బృందం

జయ జయ జయ నటరాజా - రజిత శైలరాజా ||జయ||
భావ రాగ తాళ యోగ - భామశ్రిత వామభాగ
అమర వినుత పాదయుగళ - దేవదేవ సాంబశివా ||జయ||
నిఖిలాగమ శిఖర ఘటిత - నిత్యానంద ఖేలన
చరణాశ్రిత సాధులోక - వాంఛిత పరిపాలన
చంద్రచూడ చర్మాంబర...
శింజాన మాణిక్య మంజీర ఝుశిత ప్రణవ ||జయ||

రచన: సముద్రాల పాట నెం. 12 నేపథ్యం: ఘంటసాల

హరియే వెలయునుగా - భువిని హరియే వెలయునుగా ||హరియె||
పరిపాలింప సాధుల, పరిమార్చ దనుజుల ||హరియె||
యజ్ఞకుండములు ఆరక వెలుగు
హోమ ధూమములు మింటను చెలగు
వేద గీతి వన వీధుల మ్రోగు
ఓం నారాయణాయ విద్మహె వాసుదేవాయ ధీమహీ తన్నో విష్ణు ప్రబోదయాత్
వేద గీతి వనవీథుల మ్రోగు - యాగయోగములు సాగు ||హరియె||
సకల జీవులకు సంతతి సౌఖ్యము - సిరిసంపదలు చేకూరు
పుడమిని ధర్మము నాల్గుపాదముల, నడచును జగదానందముగా ||హరియె||

రచన: సముద్రాల పాట నెం. 13 నేపథ్యం; ఘంటసాల

మా నిషాద ప్రతిష్ఠాంత్వమగమశాశ్వతీః స్సమాః
యత్ క్రౌంచ మిథునాదేకం అవధీః కామ మోహితమ్

రచన: సముద్రాల పాట నెం. 14 నేపథ్యం: రఘురావయ్య

పరమ తారకమంత్ర ప్రభావమెల్ల - పరమ తారకమంత్ర ప్రభావమెల్ల
మలచుకొన్నావు తన్మహామంత్ర మహిమ - ఆ - ఆ
కృతి రచించి నాకు గురుదక్షిణగు నిమ్ము - రామచంద్రుని లోక కల్యాణగాథ

రచన: సముద్రాల   పాట నెం. 15   నేపథ్యం: ఘంటసాల

శ్రీరామాయణ కావ్యకథ - జీవన తారకమంత్రసుధ
శ్రీరామాయణ కావ్యకధ......
తపసూ ధర్మము వీడనివాడూ - తనయులులేని దశరధుడు
తనయుల కోరి చేసెనె యాగము - దైవ మొసఁగెను పాయసము ॥శ్రీరామ

కౌసల్యా కైకేయీ సుమిత్రా - యాగఫలముగ బడసిరి కొమరుల
రామ భరత లక్ష్మణ శత్రుఘ్నుల - రఘుకుల తిలకుల వీరుల ॥శ్రీరామ

యాగము కావగ రాము పంపమని - దశరధు నడిగెను కౌశికుడు
తండ్రిశెలవు గొని తమ్మునితోడగొని - రాఘవు డాతనివెంట చనె ॥శ్రీరామ

దారి నెదురుకొను తాటక త్రుంచి - మారీచ సుబాహుల మదమణచి
క్రతువు గాచి శ్రీరఘురాముడు - మునిరాజుల దీవెనలందుకొనె ॥శ్రీరామ

రాతిబొమ్మయై రామరామయని - వగచు అహల్యకు శాపము బాపి
మిధిలకేగి హరుచాపము విరచి - జానకి నేలెను రఘునాయకుడు ॥శ్రీరామ

సీతాపతి ధరణీపతి జేయగ - జతనము చేసెను మహరాజు
రాముని వనులకుపంపి, భరతుని ప్రభుని జేయమనె కైకేయీ ॥శ్రీరామ

సీతా లక్ష్మణాయుతుడై రాముడు, విడచినాడు సాకేతపురి
పుత్రశోకమును నైపని భూపతి, మూర్ఛిలి చేరెను అమరపురి ॥శ్రీరామ

రాముని దేవునివలె పూజించిన - గుహుడు గంగను దాటించే
చిత్రకూటమున పర్ణశాలలో - చెలువతో రాముడు నివసించే ॥శ్రీరామ

భరతుడు రాముని పదముల వ్రాలీ - పురికి రమ్మని ప్రార్థించే
ఆదితప్పనని తనకు బదులుగా - పాదుకలొసగీ పంపించే ॥శ్రీరామ

రఘురాముని గని శూర్పణఖ - బిగికౌగిలి నిమ్మని డాసె
కత్తిదూసి లక్ష్మణు డా రక్కసి - ముక్కు చెవులను కోసె ॥శ్రీరామ

హుంకారించి లంకాపతి పంపెను - మారీచుని బంగారు లేడిగా
దాశరధీ వెన్నాడెను లేడిని - ధరణిజ తెమ్మని వేడగా
హా లక్ష్మణా యను అన్న పిలుపువిని - అరిగెను తోడుగ లక్ష్మణుడు
బిచ్చమడిగి ముని ముచ్చువిధాన - ముచ్చిలె సీతను రావణుడు ॥శ్రీరామ

అడ్డగించి దనుజేశు జటాయువు - రెక్కలూడి భువిపడిపోయే
లంకాపురిలో అశోకవనిలో - సీతమ్మకు తీరని చెరలాయె ॥శ్రీరామ

జానకి జాడలు తీయుదు నేను - వాలి జంపుమనె రవిసుతుడు
కిష్కింధకు నిను రాజు సేతునని – బాసలుచేసెను రవికులుఁడు
సమబలురై సుగ్రీవుఁడు వాలియు - సమరముచేసిరి కన్పించి
తరువు చాటున నిలచి రాముడు - సరగున వాలిని వధియించె
రవికుల తిలకుడు కానలసీమకు - రవిసుతురాజును జేసే
జానకి ఉనికిని కనుగొని రమ్మని - హనుమను పయనముజేసె
సంబరమేచీ అంబరవీధీ - అంబుధి దాటెను హనుమ ॥శ్రీరామ॥

తారకమంత్రము మనసున మరువని - భూమిజ కాంచెను పావనీ
రాముని ముద్రిక అమ్మకు నొసగీ - చూడామణి తన చేతగొనె
పావని ఇంద్రజిత్ బ్రహ్మాస్త్రమునకు - తలవంచె - బంధించి తండ్రి ముందుంచె
నీతిమాలిన రాజు దూతవాలమును కాల్పించే - లంకనే కాలిచి ఎగిరి
రామచంద్రుని ముందు వాలెను హనుమ....
కదనానికి కపులకూడి కదలినాడు దాశరధీ
కడలివడకి ఎడమునీయ కట్టించెను వారిధీ
అన్నా యిక సీత విడువు మన్నాడు విభీషణుడు
కన్నులురిమి అతని తలను తన్నినాడు రావణుడు
రామచంద్రు చరణములె శరణమనె విభీషణుడు
చేరదీసి లంకాపురి విభుని చేసె రాఘవుడు ॥శ్రీరామ॥
రావణ రాఘవ సమరములోనా
చావడు రావణు డెంతటికైనా
జీవరహస్యము నెఱిగిన రాముడు
శరమును వదలెను రోసానా
కడుపులో సుధాకలశము పగిలి
పడియెను రావణు డిలపైన
అతిపునీత యీ అవనీజాత అని దీవించెను హుతవహుండు
సురలును నరులును సన్నుతిసేయ పురమును జేరె రఘూద్వహుఁడు
సతీ సహోదరయుతుడై చల్లగ రాజ్యము చేసెను రఘువరుడు
శ్రీరామాయణ కావ్యకథ
జీవన తారకమంత్ర సుధ
శ్రీరామాయణ కావ్యకథ...

వాల్మీకి [తెలుగు]

మాటలు, పాటలు : శ్రీ సముద్రాల రాఘవాచార్య

దర్శకత్వం : శ్రీ సి. ఎస్. రావు

స్టుడియో : నెప్ట్యూన్ స్టుడియోస్ లిమిటెడ్

—)(తారాగణం)(—

ఎన్. టి. రామారావు	రాజన్
లీలావతి	రాకుమారి కల్యాణి
రాజసులోచన	తారా
రాజనాల	దుందుభి
కాంతారావు	మహావిష్ణు
రఘురామయ్య	నారద
పద్మనాభన్	బేతాళ
మీనాకుమారి	పాతాల
శారద	మహాలక్ష్మి
మిక్కిలినేని	రాజు

★